నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఎన్టీఆర్ కృష్ణా
బుధవారం 18 మార్చి 2026 పేజీలు 8







# సేంద్రియ సాగుకు చేయూత ఇవ్వాలి

- ఔత్సాహిక రైతులకు సులభంగా రుణాలు అందించాలి
- కేపీఐ సాధనలో బ్యాంకులు భాగస్వాములు కావాలి
- డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశంలో కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** జిల్లాను సేంద్రియ వ్యవసాయ ఉత్పతులకు హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో ఆర్గానిక్ ఫార్మింగ్‌ను ప్రోత్సహించేందుకు బ్యాంకులు కృషిచేయాలని, ఔత్సాహిక రైతులకు సులభంగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లాస్థాయి సమీక్షా కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ బ్యాంకులకు సంబంధించిన 555 బ్రాంచ్‌ల ద్వారా అందుతున్న సేవలు, వివిధ బ్యాంకింగ్ సూచికల్లో పురోగతి, వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల సాధన తదితరాలపై చర్చించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 83,500 కోట్లు లక్ష్యం కాగా డిసెంబర్ 31 నాటికి రూ. 88,269 కోట్ల పంపిణీతో 106 శాతం మేర లక్ష్యాన్ని సాధించినట్లు ఎల్‌డీఎం వివరించారు. ప్రాధాన్య రంగంలో 79 శాతం, ప్రాధాన్యేతర రంగంలో 123 శాతం మేర చేరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఆరోగ్యకర జీవనశైలికి పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా ప్రకృతి సాగు ఉత్పత్తులకు డిమాండ్ ఎక్కువైందని.. భవిష్యత్తు అంతా ఆర్గానిక్ ఉత్పత్తులదేనని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటికే 50 వేల ఎకరాల్లో ఆర్గానిక్ ఫార్మింగ్ జరుగుతోందని.. వచ్చే ఒకట్రెండు సంవత్సరాల్లో లక్షకు పైగా ఎకరాల్లో ఈ విధానం అమలు దిశగా రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆర్గానిక్ ఫార్మింగ్ రైతులకు రుణ మద్దతు అందించాలని సూచించారు. జిల్లాలో వ్యవసాయం, మిగతా 2లో...



సంక్షేమ వసతి గృహాల్లోని..

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాలు, సంక్షేమానికి సంబంధించిన సంయుక్త తనిఖీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పన పారిశుధ్యం, ఆరోగ్యం, తాగునీరు, మరుగుదొడ్లు, స్నానపు గదులు, విద్యుత్ సౌకర్యాలు, భద్రతా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. వసతి గృహాల మరమ్మతులు, విద్యార్థులకు పౌష్టికాహారం, సురక్షితమైన వాతావరణం కల్పించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. వసతి గృహాల నిర్వహణపై అధికారుల మిగతా 2లో...

## దళారీ వ్యవస్థను నిర్మూలించడమే లక్ష్యం

- రైతు గడప దగ్గరికే ఎన్డీఏ పాలన
- నున్న 'రైతన్న మీకోసం'లో విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** సాగును లాభసాటిగా మార్చడమే కాకుండా, దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతన్న మీకోసం' కార్యక్రమం మంగళవారం విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతన్నలతో నేరుగా ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల ఖాతాల్లో నిధులు జమ కావడంపై ఆయన ఆరా తీశారు. మెజారిటీ రైతులకు నగదు జమ అయిందని, సాంకేతిక కారణాల వల్ల ఒకటి రెండు చోట్ల నిధులు రాని పక్షంలో వెంటనే అగ్రికల్చర్ ఆఫీసర్లు స్పందించి ఆ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. మొదటి రెండు విడతలు పడిన వారికి మూడో విడత కూడా కచ్చితంగా అందుతుందని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం రైతు గడప దగ్గరికే పాలనను తీసుకువెళ్లాలనే లక్ష్యంతో ఈ వారం రోజుల కార్యక్రమాన్ని రూపొందించిందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 2,000తో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ. 4,000కలిపి మొత్తం నిధులను పారదర్శకంగా అందిస్తున్నామన్నారు. గతంలో ప్రకాశం జిల్లా దర్శి, కడప జిల్లా కమలాపురంలో రెండు విడతల కార్యక్రమాలు పూర్తి చేసుకుని, మూడవ విడత నిధుల పంపిణీని గన్నవరం నియోజకవర్గ సరిహద్దు గ్రామమైన సూరంపల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు మిగతా 2లో...

## భారీఎత్తున రంజాన్ తోఫా కిట్ల పంపిణీ



వివరాలు 5లో...




## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం

వివరాలు 8లో

# గ్రీన్ గ్రిడ్: ట్రాన్స్ మిషన్ లైన్లను పర్యావరణ హితంగా టెక్నాలజీ ఎలా మారుస్తుంది



**విజయవాడ మేజర్ న్యూస్ :** దశాబ్దాలుగా, విద్యుత్ ట్రాన్స్ మిషన్‌కు సంబంధించి మౌలిక సదుపాయాల విస్తరణ అనేది ఒక అనివార్యమైన అంశంగా అందరూ చూశారు. ఎత్తైన విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయడం కోసం అడవులను తొలగించడం, పచ్చని రమణీయ దృశ్యాలను తీసివేయడం అందరికి భారంగా అన్పించేది. కానీ ఇప్పుడు పరిస్థితుల్లో బాగా మార్పు వచ్చింది. పర్యావరణాన్ని కాపాడుకోవాలనే అవగాహన కూడా అందరిలో వచ్చింది. ప్రతిపాదిత గ్రీన్ ఎనర్జీ కారిడార్ 3 కింద దాదాపు 11 జిడబ్ల్యూ సౌరశక్తిని, 7 జిడబ్ల్యూ పంప్డ్ నిల్వ సామర్థ్యాన్ని అనుసంధానించే ప్రణాళికతో ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోంది. దీనివల్ల గ్రీన్ గ్రిడ్‌ను నిర్మించడం కోసం అడవులను ఏమాత్రం తొలగించకుండా పనిపూర్తి చేయవచ్చని తెలుస్తోంది. ట్రాన్స్ మిషన్ ఇంజనీరింగ్‌లో పురోగతి వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తన విద్యుత్ నెట్ వర్క్ ను మరింతగా విస్తరించుకునేందుకు వీలు కల్పించింది. అదే సమయంలో విద్యుత్ లైన్ల ఏర్పాటు చేయడం కోసం పర్యావరణ సమతుల్యాన్ని తొలగించడం గణనీయంగా తగ్గిస్తుందని నిపుణులు అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ ప్రాంతంలోని పెద్ద సౌర, పవన ప్రాజెక్టులను విశాఖపట్నం, విజయవాడ వంటి ప్రధాన డిమాండ్ కేంద్రాలకు అనుసంధానించాల్సిన అవసరం ఉంది. ఇలాంటి సమయంలో విస్తృత రైట్-ఆఫ్-వే కారిడార్లు, అధిక-వోల్టేజ్ లైన్లు చెట్లతో సంబంధంలోకి రాకుండా చూసుకోవడానికి వృక్షసంపదను తొలగించారు. ఎందుకంటే ఎత్తైనా టవర్లకు ఎక్కడా చెట్లు అడ్డు రాకుండా భూమి చదునుగా ఉండేలా చూసుకోవాల్సిన అవసరం ఉంది. పవర్ ట్రాన్స్ మిషన్ విజయవంతం కావాలంటే బలమైన ప్రసార నెట్‌వర్క్ కీలకమని ఇంధన రంగ నిపుణులు చెప్తున్నారు. సీనియర్ విద్యుత్ రంగ నిపుణుడు సద్దాఫ్ ఆలం మాట్లాడుతూ, ఆధునిక టవర్ డిజైన్‌లు ఇప్పటికే పర్యావరణ అవాంతరాలను తగ్గించడంలో సహాయపడుతున్నాయని అన్నారు. "బాగా వెడల్పుగా ఉండే లాటిస్ టవర్లను ఏర్పాటు చేయడం కోసం గతంలో పెద్ద కారిడార్లను క్లియర్ చేయాల్సి వచ్చింది. టవర్ డిజైన్ లో వచ్చిన అద్భుతమైన మార్పుల వల్ల, ఇప్పుడు నిర్మాణాలకు చాలా తక్కువ గ్రౌండ్ స్పేస్ అవసరం పడుతుంది. ఇప్పుడిదే వాటిని అటవీ-స్నేహపూర్వకంగా మార్చేసింది. ఏపీ ట్రాన్స్ కో వంటి సంస్థలు ముఖ్యంగా దట్టమైన ప్రాంతాలలో ఇరుకైన-బేస్ టవర్లు, మోనోపోల్‌లను ఎక్కువగా స్వీకరిస్తున్నాయి" అని ఆలం అన్నారు. అలం చెప్పిన దాని ప్రకారం, మోనోపోల్ టవర్లు దాదాపు 50-60 శాతం భూమి విస్తీర్ణాన్ని తగ్గించగలవు, వరుసగా ఉండే చెట్ల సమూహాలకు భంగం కలిగించకుండా ట్రాన్స్ మిషన్ లైన్లు ఇరుకైన కారిడార్ల గుండా వెళ్ళడానికి వీలు కల్పిస్తాయి. "అటవీ ప్రాంతాల్లో, మోనోపోల్ టవర్లు ఇంజనీర్లకు ఎక్కువ సౌలభ్యాన్ని ఇస్తున్నాయి. నిర్మాణాలను సహజ క్లియరింగ్‌లలో లేదా తక్కువ దట్టమైన వృక్షసంపద ఉండే ప్రాంతాల్లో ఏర్పాటు చేయవచ్చు. ఇది అటవీ విస్తీర్ణం, వన్యప్రాణుల ఆవాసాలకు ఆటంకం కలిగించడాన్ని గణనీయంగా తగ్గిస్తుంది" అని ఆయన జోడించారు. ఇక్కడ వచ్చిన మరో అద్భుతమైన టెక్నాలజీ అప్ డేట్ ఏంటంటే... అధిక-ఉష్ణోగ్రత తక్కువ-సాగ్ కండక్టర్ల వాడకం. సాంప్రదాయిక ట్రాన్స్ మిషన్ వైర్లు భారీ విద్యుత్ భారం కింద వేడెక్కినప్పుడు కుంగిపోతాయి. కానీ ఇప్పుడు వాటి భద్రత దృష్ట్యా విస్తృత వృక్షసంపద ఉండడం చాలా అవసరం.

# 48 శాతం డెలివరీ భాగస్వాములు ఈవీలకు మారేందుకు సిద్ధం

## వెల్లడించిన ఫ్లిప్‌కార్ట్ అధ్యయనం



**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశానికి చెందిన స్వదేశీ ఈ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ ఫ్లిప్‌కార్ట్, లాస్ట్-మైల్ లీప్: భారతదేశపు ఎలక్ట్రిక్ మొబిలిటీ పరివర్తనను వేగవంతం చేయడానికి డెలివరీ ఫ్లీట్‌లను బలోపేతం చేయడం అనే వైట్‌పేపర్‌ను విడుదల చేసింది. ఈ నివేదిక దేశవ్యాప్తంగా 6,000 మందికి పైగా విష్ మాస్టర్స్, అంటే, డెలివరీ భాగస్వాములపై నిర్వహించిన సర్వే ఆధారంగా రూపొందించబడింది. ఈ అధ్యయనం ప్రకారం, దక్షిణ భారతదేశంలోని డెలివరీ భాగస్వాములు ఎలక్ట్రిక్ వాహనాలకు మారడానికి గట్టి ఆసక్తి చూపుతున్నారు. సర్వేలో పాల్గొన్న దక్షిణ ప్రాంతానికి చెందిన వారిలో సుమారు 48 శాతం మంది ఈవీలను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడైంది. ఈ ఫలితాలు, దక్షిణ భారత డెలివరీ ఎకోసిస్టమ్‌లో ఎలక్ట్రిక్ మొబిలిటీపై వేగంగా పెరుగుతున్న ఆసక్తిని సూచిస్తున్నాయి. రైడర్లు ఈవీలను స్వీకరించడం ద్వారా లభించే ఆర్థిక, ఆపరేషనల్ ప్రయోజనాలను ఎక్కువగా గుర్తిస్తున్నట్లు ఈ నివేదిక తెలియజేస్తోంది. ఈ అధ్యయనం ప్రకారం, డెలివరీ భాగస్వాముల్లో ఈవీలను స్వీకరించాలనే ఆసక్తి గణనీయంగా కనిపిస్తోంది. అయితే, ప్రస్తుతం ఈవీ వినియోగం పరిమితంగానే ఉంది. సుమారు 94.3 శాతం డెలివరీ భాగస్వాములు ఇప్పటికీ పెట్రోల్ ఆధారిత టూ-వీలర్లపైనే ఆధారపడుతున్నారు. ఈ ఫలితాలు చూస్తే, ఆసక్తి, వాస్తవ వినియోగం మధ్య ఉన్న అంతరం ప్రధానంగా ప్రవర్తనా సమస్యల వల్ల కాకుండా నిర్మాణాత్మక అడ్డంకుల వల్ల ఏర్పడుతున్నదని సూచిస్తున్నాయి.

# రోహిత్ శర్మ, ప్యాడీడీ అప్టాన్ భాగస్వామ్యంలో ఆర్ఎస్ కోడ్‌ను వెల్లడించిన రాయల్ స్టాగ్

**విజయవాడ మేజర్ న్యూస్ :** క్రికెట్ జ్వరం తారాస్థాయిలో ఉన్న సమయంలో, సీగ్రామ్ రాయల్ స్టాగ్ ప్యాకేజ్డ్ త్రాగునీరు రాయల్ స్టాగ్ కోడ్ ఆఫ్ లార్జ్ (ఆర్ఎస్ కోడ్)ను ఆవిష్కరించింది. ఇది బ్రాండ్ అంబాసిడర్, టీం ఇండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, మెటల్ కండిషనింగ్ కోచ్ ప్యాడీ అప్టన్ లతో కూడిన మొదటి డేటా ఆధారిత కార్యక్రమం. విజయాన్ని డీకోడ్ చేయడానికి విజయాన్ని సంబరం చేయడానికి మించి వెళ్తుంది. రెండు ఐసీసీ టీ20 ప్రపంచ కప్పులను గెలిచిన ఏకైక భారతీయుడు రోహిత్ శర్మ, భయం లేని వ్యక్తిత్వం, విజయాన్ని ప్రతిబింబిస్తాడు. జీవితాన్ని తనదైన విధానంలో జీవించడం, ప్రామాణికమైనది. రాయల్ స్టాగ్ గొప్పగా జీవించే సిద్ధాంతానికి పూర్తి అనుగుణంగా ఉంటుంది. ఆర్ఎస్ కోడ్ అనేది రోహిత్ శర్మ లోతైన డేటా విశ్లేషణ ఫలితం. ఇది రాయల్ స్టాగ్ బ్రాండ్ స్ఫూర్తితో కలిపి డేటా సైన్స్ ను వినియోగించి ఈ క్షణంలో జీవించడం, గొప్పగా జీవించడం సిద్ధాంతాన్ని సంబరం చేసుకోవడం చుట్టూ కేంద్రీకరించబడింది. ఈ ప్రక్రియ విజయాన్ని డీకోడింగ్ చేయడానికి పునాది వేసే నాలుగు విలక్షణమైన వ్యక్తిత్వ లక్షణాలను వెల్లడించింది. ఈ లక్షణాలు ప్రతి వ్యక్తికి విలక్షణంగా ఉంటాయి. నాలుగు నిర్వచించబడే లక్షణాలు రోహిత్ విజయానికి నిరంతరంగా మద్దతునిస్తున్నాయి. లక్షణాలు రాయల్ స్టాగ్ దీర్ఘకాలం సిద్ధాంతాన్ని నిజంగా ప్రతిబింబిస్తున్నాయి.




పూర్తి కార్యక్రమానికి విశ్వశనీయతను తీసుకురావడానికి, కార్యక్రమానికి సబ్జెక్ట్ నిపుణుడిగా, పెర్ఫార్మెన్స్ డేటాను అర్థవంతమైన ఆలోచనలుగా అనువాదం చేసిన కాంపైన్ ప్యాడీ అప్టాన్ ను చూపిస్తుంది.



## ఎల్.ఓ.సీలను అందజేసిన ఎమ్మెల్యే వసంత

**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** అనారోగ్య బాధితులకు వైద్య చికిత్సల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో శాసనసభ్యుని కార్యాలయంలో ఎల్.ఓ.సీలను అందజేసిన అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ 16 మందికి తాజాగా రూ.34,32,304లు ఆర్థికసాయం సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు అయినట్లు పేర్కొన్నారు. ఈ సాయాన్ని సద్వినియోగం చేసుకొని తగు వైద్య చికిత్సలు పొంది వారంతా ఆరోగ్యకరంగా ఉండాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ఆకాంక్షించారు. స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ, వార్డు సభ్యులకు శిక్షణా తరగతులు




**మొవ్వ మేజర్ న్యూస్:** మండల కేం ద్రమైన మొవ్వ మం డల పరిషత్ కార్యాలయంలో మంగళ వారం పంచాయతీ పాలకమండలి సభ్యు లకు, ఎంపీటీసీ సభ్యులకు అభివృద్ధిపై శిక్షణ తరగతులను నిర్వహించారు. అండర్ ఆర్ జి ఎస్ ఏ రూరల్ యాక్షన్ ప్లాన్ 2025-26 సంవత్సరానికి సంబంధించి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ఈశిక్షణా తరగతులు నిర్వహించారు. 15 అంశాలపై పెడసనగల్లు గ్రామ కార్యదర్శి జొన్న.దేవచంద్రరావు సభ్యులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ తరగతులకు ఎంపీడీఓ డి.సుహాసిని ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యులకు పంచాయతీలు అభివృద్ధి దశలో పయనించడం కోసం పలు సూచనలు చేశారు. డిప్యూటీ ఎంపీడీఓ ఎన్.శ్రీలక్ష్మి, పలువురు ఎంపీ టీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బాటసారులకు మజ్జిగ పంపిణీ



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కూచిపూడి వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘ నేత కటకం పూర్ణచంద్రరావు (చిట్టి) అనురాధ దంపతుల సహకారంతో వేసవి దాహార్తిని తీర్చేందుకుగాను చల్లటి మజ్జిగ పంపిణీ చేశారు. వాసవి వనిత క్లబ్ సేవా కార్యక్రమాలలో భాగంగా పెదపూడి పంచాయతీ పరిధిలోని మచిలీపట్నం రోడ్ లోఅనూరాధ డ్రై ఫ్రూట్స్ షాపు వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి చిత్రపటానికి, అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమశీలో జోన్ చైర్మన్.వై. జగన్మోహనరావు,ఆర్యవైశ్య సంఘ నేతలు ఏచూరి ఉమాశంకర్, కటకం పూర్ణచంద్రరావు, లక్షాధికారి, ఆలపాటి శ్రీనివాస్, అభి, బోదినపల్లి ప్రసూనారాణి, బావిశెట్టిగౌరీ మహాలక్ష్మి, చిట్టూరికన్యాకుమారి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పత్రికా ప్రకటన

తేది : 14/03/2026

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయముల సంస్థ ఆధ్వర్యములో నడపబడుచున్న మైనారిటీ విద్యాలయములలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశం కొరకు నోటిఫికేషన్ వెలువడింది. ఆన్‌లైన్‌లో https://aprs.apcfss.in వెబ్ సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవటానికి మార్చ్ 31 ఆఖరి తేది. ప్రవేశ పరిక్ష నిర్వహించు తేది- 24/04/2026 (శుక్రవారం) అని ప్రిన్సిపాల్ బేతపూడి రవి గారు తెలిపారు. 5వ తరగతి 80 సీట్లు, 6వ తరగతి 70, 7వ తరగతి 51, 8వ తరగతి 45 సీట్లు ఖాళీగా, ఉన్నట్లు వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 31వ తేదీ లోపు https://aprs.apcfss.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ముస్లిం, బిసి-సి విద్యార్థులకు మొదటి ప్రాధాన్యం ఇస్తారన్నారు. ఏప్రిల్ 24న ప్రవేశ పరీక్ష ఉంటుందని, ఇతర వివాములకు ప్రిన్సిపాల్ ఏపిఆర్ఎస్ (మైనార్టీ బాలుర) మచిలీపట్నం, ఫోన్ 8712625035 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

**ప్రిన్సిపాల్**, ఏపిఆర్ మైనారిటీ బాలుర పాఠశాల,
చిలకలపూడి, మచిలీపట్నం, కృష్ణాజిల్లా-521002.



## రైతన్నా మీకోసంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**పామర్రు మేజర్ న్యూస్ :** అన్నదాత సుఖీభవ పథకం కింద మూడో విడత రైతులకు ఖాతాలలో నగదు జమ చేసిన సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతన్నా మీకోసం కార్యక్రమం లో భాగంగా మండల పరిధిలోని జమీ గోల్వేపల్లి, పెదమద్దాలి గ్రామాలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ఆయా గ్రామాలలో పార్టీ నాయకులు, అధికారులతో కలిసి ఇంటింటికి తిరిగి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సహకారం గురించి వివరించారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతిగా ఉందని, అందుకే ఇచ్చిన హామీలలో భాగంగా రైతులకు 20వేల రూపాయల నగదును అన్నదాత సుఖీభవ పథకం కింద ఆర్థిక సహాయంగా అందించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, గ్రామ పార్టీ అధ్యక్షులు యెర్నేని అరవింద్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు స్వర్ణలత లతో పాటు పలువురు వ్యవసాయ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం ఈ కూటమి



**పెడన, మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పెద్దపేట వేస్తోందని రాష్ట్రవ్యాప్తంగా సుమారు 47 లక్షల మంది రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా 2,677 కోట్ల ఆర్థిక సాయం అందించామని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మండల పరిధిలోని లంకల కలవగుంటలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు రైతులకు అవగాహన కల్పించడం కోసం రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 47 లక్షల మంది రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల ద్వారా రూ.2677 కోట్ల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. వ్యవసాయ అధికారులు వ్యవసాయ అభివృద్ధికి ఊతమిచ్చే పంచ సూత్రాలతో పాటు వివిధ అంశాలపై రైతులకు ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చోరగుడి, కృష్ణాపురంలలో రైతన్నా మీకోసం నిర్వహణ



**పమిడిముక్కల మేజర్ న్యూస్:** రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చోరగుడి, కృష్ణాపురం గ్రామాలలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి గణేష్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి సునీల్ గవాస్కర్ పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న 5 కీలక సూత్రాలను రైతులకు వివరించారు. ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేలా ప్రాజెక్టుల పురోగతి, సూక్ష్మ సేద్యం (మైక్రో ఇరిగేషన్) ఆటోమేషన్ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్, కొబ్బరి, కోకో వంటి పంటలను సాగు చేయడం ద్వారా అధిక ఆదాయం పొందే మార్గాలను సూచించారు. వ్యవసాయంలో డ్రోన్లు, ఏఐ, శాటిలైట్ సాంకేతికత వాడకం గురించి వివరించారు. ముఖ్యంగా ఎపిఎఐఎంఎస్ 2.0 (ఫార్మర్ యాప్) ద్వారా రైతులు పొందే సేవల గురించి వివరించారు. రైతులు పంటను నేరుగా అమ్మడమే కాకుండా, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజీల ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి లాభాలు గడించాలని కోరారు. విత్తనం నుండి విక్రయం వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని, భూసార పరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డ్స్ పంపిణీ, ఇన్-పుట్ సబ్సిడీ, పంట రుణాల ద్వారా రైతులకు అందుతున్న ఆర్థిక సహాయం వివరాలను రైతులకు వివరించారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే వసంత







### మాడిపోయిన చిక్కీలు ఇచ్చారని విద్యార్థుల ఫిర్యాదు

### తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు భరోసా

**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా స్వీకరించారు.వంట గది, పరిసరాల పరిశుభ్రత, భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. ఇక్కడ ప్రతిరోజూ మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుందని విద్యార్థిని, విద్యార్థులను ఆరా తీశారు.ఆహార పదార్థాల రుచి పై పిల్లలను వాకబు చేశారు.ప్రతిరోజూ మెనూ ప్రకారం ఆహారం పెడుతున్నారా..? ఏమైనా లోపాలు ఉన్నాయా..? అంటూ పిల్లలను ప్రశ్నించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం బాగానే ఉందన్నారు.కానీ మాడిపోయిన చిక్కీలు ఇచ్చారని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుకి విద్యార్థులు ఫిర్యాదు చేశారు. చిక్కీలను ఎమ్మెల్యే తిని పరిశీలించారు. దీనిపై తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు విద్యార్థులకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన సమయాన్ని బట్టి తను గొల్లపూడిలో ఆకస్మిక తనిఖీల్లో ఉండగా, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మైలవరంలో ఇటీవల ఆరోపణలు వచ్చిన ఎంపీపీ స్కూలును ఆకస్మికంగా తనిఖీ చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో ఎటువంటి లోటు లేకుండా మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అమలు చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో ఎస్.ఎం.సిలు, ఉపాధ్యాయులు భోజన పథకాన్ని ప్రతిరోజూ పర్యవేక్షించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో ఎటువంటి లోపాలు వున్నా, నిబంధనలు ఉల్లఘించినా తక్షణమే ఆయా వంట ఏజెన్సీలను తొలగిస్తామని అన్నారు. నిబంధనల ప్రకారం అధికారులపై కూడా చర్యలు తప్పవన్నారు. ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్ చిన్నారుల చదువులు, వారికి అందించే పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని పేర్కొన్నారు. విద్యార్థులకు భోజనం అందించే క్రమంలో రుచితో పాటు శుచిగా భోజనం వడ్డించాలని అన్నారు. ఆహారాన్ని తయారు చేసే నిత్యావసర వస్తువులు కూడా సురక్షిత ప్రదేశంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిల్వ చేయాలని ఆదేశించారు. పాఠశాలలలోని బియ్యం, ఇతర నిత్యావసర వస్తువుల నిల్వలను స్టాక్ రిజిస్టర్ లను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ ప్రకారం అక్కడే బియ్యం నిల్వలు ఉన్నప్పటికీ రిజిస్టర్ లో చివరగా వచ్చిన నిల్వలు నమోదు చేయాలేదని గుర్తించారు. ఇకపై అంతా సవ్యంగా ఉండాలని, ఎప్పటికప్పుడు అప్ డేట్ సమాచారం ఉండాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం సహించేది లేదన్నారు.

# గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే

### విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే - విద్యార్థులకు పలు సూచనలు అందించిన కుమార్ రాజా







**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉరుటూరు శివారు నల్లగుంట గ్రామంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ (బాలురు) గురుకుల పాఠశాలను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని విద్యార్థుల హాజరు, విద్యా స్థాయి, వసతి సౌకర్యాలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా భోజన కార్యక్రమం నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. పాఠశాలలో అందిస్తున్న సదుపాయాలు, ఆహార నాణ్యత, శుభ్రత విషయాలలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీ ద్వారా పాఠశాల నిర్వహణలో పారదర్శకత పెంపొందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఏమైనా సమస్యలు ఏర్పడితే నేర్గతం దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా విద్యార్థులకు, అలాగే పాఠశాల సిబ్బందికి కూడా కుమార్ రాజా సూచించారు.

# మధ్యాహ్న భోజనం నాణ్యత లేకపోతే కఠిన చర్యలు తప్పవు

### భోజన పథకానికి సంబంధించిన రికార్డులు కూడా సక్రమంగా ఉండాలి : హెచ్చరించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్





**పెడన, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం విషయంలో భోజనం నాణ్యత ప్రమాణాలు ఏమాత్రం తగ్గకుండా చూడాలని ఒకవేళ నాణ్యత తగ్గితే వారిపై కఠిన చర్యలు తప్పవని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ హెచ్చరించారు. ఈ మేరకు మండలం ఊరిమి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల మధ్యాహ్న భోజన సమయానికి ఎవ్వరికీ తెలియకుండా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో కలిసి భోజనశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించామన్నారు. లేదంటే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆ తర్వాత భోజనాలు చేస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి, విద్యార్థులతో కలసి భోజనం చేస్తూ విద్యా బోధన విషయాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే టీచర్ల కొరత గురించి ఉపాధ్యాయులను అడిగారు. టీచర్ల కొరత, ఇతర సమస్యల గురించి ఒక రిపోర్ట్ కాపీ ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. బుచ్చన్న భోజనానికి సంబంధించిన రికార్డులు కూడా పక్కాగా ఉండాలని లేనిచో ప్రధానోపాధ్యాయులపై కుకింగ్ ఏజెన్సీలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి పాఠశాలను ఏ సమయంలోనైనా ఆకస్మికంగా తనిఖీ చేస్తానని పేర్కొన్నారు. ఏ ఒక్క విద్యార్థి అయినా సరే మధ్యాహ్న భోజనం బాగోలేదని చెబితే వెంటనే ఏజెన్సీని రద్దు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, అధికారులు ఉన్నారు.

# 3 డివిజన్‌లలో భారీఎత్తున రంజాన్ తోఫా కిట్ల పంపిణీ



## 3500 ముస్లిం కుటుంబాలకు అందజేసిన ఎమ్మెల్యే బొండా



**విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ :** 31 శ్రీనగర్ మూడవ లైన్ అన్న నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద, 61 శాంతినగర్ శాంతరి కార్యాలయం వద్ద, 59వ డివిజన్ సింగ్ నగర్ బుదాల ఆదాం కళ్యాణ మండపం నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీఎత్తున రంజాన్ తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సుమారు 3500 మంది ముస్లిం మైనార్టీ కుటుంబాలకు తోఫా కిట్లు అందజేసి పండుగ సంతోషాన్ని పంచుకున్నారు. కార్యక్రమ ప్రాంగణం ముస్లిం సోదర సోదరీమణులతో కళకళలాడుతూ ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు హాజరై లబ్ధిదారులకు స్వయంగా తోఫా కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం చివరి దశకు చేరుకున్న ఈ సందర్భంలో ముస్లిం మైనార్టీ కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం మైనార్టీ సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. పింఛన్లను రూ.3000 నుండి రూ.4000కు పెంచినట్లు, వికలాంగులకు రూ.3000 నుండి రూ.6000కు పెంచినట్లు వివరించారు. అలాగే అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు, ఆర్థికంగా బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ముస్లిం మైనార్టీల విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాలలో కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని నియోజకవర్గంలో సుమారు 15,000 ముస్లిం మైనార్టీ కుటుంబాలకు "రంజాన్ తోఫా" అందజేయడానికి తన సొంత నిధులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆదరణతో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని, మైనార్టీ కుటుంబాల అభ్యున్నతే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అల్లా ప్రసాదించిన శక్తి మేరకు ఎల్లప్పుడూ ముస్లిం సోదర సోదరీమణులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ స్థానిక కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ముస్లిం మైనార్టీ సోదర సోదరీమణులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా సాగింది. చివరగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లాలో గృహ నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో గృహ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని మీకోసం సమావేశ మందిరంలో గృహ నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి మండలాలు, పురపాలికల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత 20 రోజులుగా గృహ నిర్మాణ పనులు పురోగతి పరిశీలిస్తే 844 గృహాలు దశల వారి మార్పు జరిగాయని, అందులో 306 గృహాలు పైకప్పు స్థాయి నుండి రూఫ్ క్యాస్ట్ స్థాయికి చేరుకున్నాయన్నారు. ఆ ప్రకారం 16,515 ఇళ్లకు గాను ఇంకను 16,209 ఇల్లు నిర్మించాల్సి ఉందన్నారు. గృహ నిర్మాణంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలన్నారు. దశలవారీగా పనులు పూర్తయిన తర్వాతనే సంబంధిత గృహ నిర్మాణాల బిల్లులు లబ్ధిదారులకు చెల్లించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పనులు కాకుండానే ముందుగా చెల్లించరాదని స్పష్టం చేశారు. ఎవరికైనా చెల్లింపులు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలన్నారు.ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు, ప్రత్యేక అధికారులు జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, మత్స్యశాఖ జేడీ అయ్యా నాగరాజా, ఐసిడిఎస్ పి డి ఎం ఎన్ రాణి, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, సమగ్ర శిక్ష ఏపిసి కుమిదిని సింగ్, టిడ్కో పీవో చిన్నోడు, మచిలీపట్నం, గుడివాడ, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, మనోహర్,నజీర్, గృహ నిర్మాణ సంస్థ ఈఈలు బుచ్చిబాబు, శివప్రసాద్ పలువురు ఎంపీడీవోలు, డిఈఈలు, ఏ ఈ లు పాల్గొన్నారు.



## వానపాములలో పెయ్యదూడల ప్రదర్శన నిర్వహణ

**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వానపాముల గ్రామంలో మంగళవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పెయ్యదూడల ప్రదర్శన నిర్వహించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎన్. చిననరసింహులు ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు పలు సూచనలు అందజేశారు. అలాగే పెయ్యదూడల ప్రాముఖ్యతను వివరించారు. గన్నవరం పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణాధికారి డాక్టర్ సజ్జా నాగభూషణం ఈ కార్యక్రమంలో పాల్గొని పశుపోషణ, పెయ్యదూడల వీర్యం తదితర అంశాల గూర్చి వివరించారు. కాగా వానపాముల, పరిసర గ్రామాల రైతులు 33 లేగ దూడలను ఈ పశుప్రదర్శనకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి (చంటి), నూతక్కి విశ్వేశ్వర రావు, జమీదింటకుర్రు పాల సేకరణ కేంద్రం అధ్యక్షులు మెండెం బసవయ్య, వానపాముల గ్రామ టిడిపి అధ్యక్షులు వేగిరెడ్డి శంకరరావు, కొర్నిపాడు గ్రామ మాజీ సర్పంచ్ సూరపనేని పద్మ, స్థానిక పాల సేకరణ కేంద్రం అధ్యక్షులు మెండెం ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు. పశుసంవర్ధక శాఖ యలమర్రు సహాయ సంచాలకులు డాక్టర్ జి.వి.నరసింహారావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలైన పెయ్యదూడల యజమానులకు బహుమతులను అందజేశారు. అంతేకాక పాల్గొన్న లేగ దూడల యజమానులకు కూడా బహుమతులు, మినరల్ బ్లాక్స్, లివర్ టానిక్ లను అందజేశారు.

## ఉగాది, రంజాన్ ఉత్సవాలు నిర్వహించండి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉగాది, రంజాన్ ఘనంగా నిర్వ హించాలని డిఆర్‌ఓ కె. చంద్రశేఖర్ రావుకు మంగళవారం మైనార్టీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, అసీం బేగ్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, పి.వి. ఫణి కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో సంస్కృతి సాంప్రదాయాలకు చాలా కాలంగా టిడిపి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది అన్నారు. తెలుగువారి మొట్టమొదటి పండగ అయిన ఉగాది పండుగను ప్రభుత్వ రంగా ఘనంగా నిర్వహించాలి అన్నారు.ముస్లింలు ఎంతో పవిత్రంగా త్యాగానికి ప్రతీకగా భావించే రంజాన్ వేడుకలను ప్రభుత్వపరంగా జిల్లా యంత్రాంగం పక్షాన నిర్వహించాలని కోరారు. మచిలీపట్నం మతసామరస్యానికి ప్రతీక అన్నారు. అనాదిగా వస్తున్న పండుగలను అందరూ కలిసి చేసుకునేందుకు ప్రభుత్వం పక్షాన అవకాశం కల్పించాలని డి ఆర్ వో ని కోరినట్లు తెలి పారు. ప్రభుత్వం వివిధ కార్పొరేషన్లకు నియమించిన డైరెక్టర్లను ప్రభుత్వం నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాలకు, ఉత్సవాలకు ప్రోటోకాల్ పరంగా ఆహ్వానించాలని డిఆర్‌ఓ ని కోరినట్లు తెలిపారు.

## తప్పనిసరిగా విద్యుత్ దీపాలు బాగా వెలగాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని జాతీయ రహదారుల్లో ప్రమాదాల నివారణకు తప్పనిసరిగా విద్యుత్ దీపాలు బాగా వెలగాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో జిల్లా రహదారి భద్రత కమిటీ సమావే శం నిర్వహించి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మచిలీపట్నం విజయవాడ జాతీయ రహదారి 65 మార్గంలో విద్యుత్ దీపాలు సరిగా వెలగడం లేదన్నారు.దీంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ప్రస్తుతం ఉన్న సోడియం వ్యాపర్ విద్యుత్ దీపాల వలన తరచూ సమస్యలు తలెత్తుతున్న దృష్ట్యా వాటి స్థానంలో ఎల్ఈడి దీపాలు గాని సౌరశక్తి దీపాలు గాని ఏర్పాటు చేయుటకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి తీసుకొని రావాలన్నారు. అలాగే ప్రధాన మార్గంలో వేగనిరోధకాల ఏర్పాటు చేసిన చోట సూచిక బోర్డులు వెంటనే ఏర్పాటు చేయాలన్నారు అక్కడ రహదారి మార్కింగ్ కూడా పూర్తి చేయాలన్నారు. మోర్త్ నిర్వహిస్తున్న జాతీయ రహదారిపై 41 చోట్ల విద్యుత్ దీపాలు వెలగకపోవడం సరైనది కాదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ విద్యుత్ దీపాలు సరిగా వెలిగేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ వివి నాయుడు, ఆర్టీవో ఎన్ యు ఎన్ ఎస్ శ్రీనివాసరావు, డి పి టి ఓ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ డిఎం పెద్దిరాజు, జాతీయ రహదారి పి డి విద్యాసాగర్, డిఎంహెచ్ఓ డాక్టర్ యుగంధర్, ఆర్ అండ్ బి ఈ ఈ లోకేశ్వ రావు, సర్వ శిక్ష ఏపీసి కుమిదిని సింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగ శక్తి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈనెల 18వ తేదీ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం దివ్యాంగ శక్తి ప్రారంభ కార్యక్రమం ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్ నుండి దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రారంభ కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం దివ్యాంగులకు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేసే సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం అన్ని నియోజకవర్గ స్థాయిలలో సంబంధిత శాసనసభ్యులభాగస్వామ్యంతో సజావుగా నిర్వహించాలన్నారు. ఆయా ప్రాంతాల దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పై అంతస్తులో కాకుండా క్రింది భవనంలోనే భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో డిఆర్ఓ చంద్రశేఖర రావు, వయోవృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు, డిపిటిఓ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ డిఎం పెద్దిరాజు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు మార్కెటింగ్ ఏడి నిత్యానందం, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, మెప్మా పీడీ సాయిబాబు, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, ద్వామా పీడీ శివ ప్రసాద్, జడ్పీసీఈఓ కన్నమ నాయుడు, మార్క్ఫెడ్ డి ఎం మురళీ కిషోర్, మచిలీపట్నం గుడివాడ ఉయ్యూరు ఆర్డీఓలు సాంబశివరావు బాలసుబ్రమణ్యం శ్రీదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.

# 3.2 కోట్ల కిలోమీటర్లు దాటిన ఒబెన్ ఎలక్ట్రిక్ కస్టమర్లు..



**విజయవాడ, మార్చి 17, మేజర్ న్యూస్ :** ఒబెన్ ఎలక్ట్రిక్ భారతదేశంలో ఆర్&డీ ఆధారిత ప్రముఖ స్వదేశీ ఎలక్ట్రిక్ మోటర్ సైకిల్ తయారీదారు ఒబెన్ ఎలక్ట్రిక్ కంపెనీ దేశవ్యాప్తంగా విడుదల చేసిన రెండేళ్లలోపే ఒబెన్ మోటార్‌సైకిళ్ల రైడర్లు భారతీయ రహదారులపై సమిష్టిగా 3.2 కోట్ల కిలోమీటర్లకు పైగా ప్రయాణించారని ఈరోజు ప్రకటించింది. దీని ద్వారా రోజువారీ ప్రయాణానికి వినియోగదారులు తమ ప్రాథమిక ప్రయాణ ఎంపికగా ఒబెన్ మోటార్‌సైకిళ్లపై ఎంతగా ఆధారపడుతున్నారో స్పష్టమవుతోంది. 2024 ప్రారంభం నుంచి వివిధ మార్కెట్లలోని వాహన డేటా నుంచి సేకరించిన ఈ మొత్తం దూరం, నగరాల్లోని రైడర్లు విభిన్న ట్రాఫిక్ వాతావరణాలు, భూభాగాలు, వాతావరణ పరిస్థితులలో రోర్, రోర్ ఈజెడ్, రోర్ ఈజెడ్ సిగ్మా సహా కంపెనీ రోర్ పోర్ట్‌ఫోలియోను నిరంతరంగా రోజువారీ ఉపయోగాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ కిలోమీటర్లు స్థిరమైన వాస్తవ-ప్రపంచ ప్రయాణ పద్ధతులను హైలైట్ చేస్తూ, విభిన్న పట్టణ కారిడార్లు, రహదారి పరిస్థితులలో తమ రోజువారీ ప్రయాణానికి వినియోగదారులు ఒబెన్ మోటార్‌సైకిళ్లపై ఎలా అధికంగా ఆధారపడుతున్నారో చూపిస్తున్నాయి. 85+ నగరాల్లో విస్తరిస్తున్న తన ఉనికితో, ఒబెన్ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిళ్లు ప్రయాణించిన కిలోమీటర్ల సంఖ్య, దాని విస్తరిస్తున్న రైడర్స్ సంఖ్యలో విస్తృతమైన రోజువారీ వినియోగాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రయాణించిన కిలోమీటర్లలో కర్ణాటక, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ వంటి రాష్ట్రాలు గణనీయమైన వాటా కలిగి ఉన్నాయి. ఇది కీలకమైన పట్టణ మార్కెట్లలో బలమైన ఆదరణతో రోజువారీ నగర ప్రయాణంలో ఒబెన్ మోటార్‌సైకిళ్ల పాత్రను మరింత బలోపేతం చేస్తుంది. రోజువారీ ప్రయాణాన్ని సులభతరం చేయడమే కాకుండా, ఈ మార్పు రైడర్లకు స్పష్టమైన ఆర్థిక ప్రయోజనాలూ అందిస్తోంది. సమిష్టిగా, వినియోగదారులు పెట్రోల్ ఖర్చులలో ౩ కోట్లు ఆదా చేయడంతో పాటు, సుమారు 385 మెట్రిక్ టన్నుల సీవోఇ ఉద్గారాల తగ్గింపునకు కూడా దోహదపపడింది. ఇది రోజువారీ ప్రయాణాలకు ఒబెన్ మోటార్‌సైకిళ్లపై ఆధారపడటం వల్ల కలిగే ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాలను స్పష్టం చేస్తుంది. ఈ నిరంతర వినియోగానికి తోడ్పాటుగా రైడర్లు తమ రోజువారీ ప్రయాణానికి మోటార్‌సైకిళ్లపై నమ్మకంగా ఆధారపడేలా చూసేందుకు కంపెనీ ప్రత్యేక ఆఫ్టర్ సేల్స్ సర్వీస్ అయిన ఒబెన్ కేర్ ఉంది. విస్తరిస్తున్న సర్వీస్ మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన టెక్నీషియన్లు, 24ఐ7 కస్టమర్ సపోర్ట్‌తో ఒబెన్ కేర్ మోటార్‌సైకిళ్లను నిరంతరం రోడ్డుకు సిద్ధంగా ఉంచడంలో సహాయపడుతుంది, అదే సమయంలో భారతదేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు నిరంతరాయ సర్వీస్ లభ్యతను అందుబాటులో ఉంచుతుంది. కీలక మైలురాయి చేరుసుకున్న సందర్భంగా ఒబెన్ ఎలక్ట్రిక్ వ్యవస్థాపకురాలు & సీఈఓ మధుమితా అగ్రవాల్ మాట్లాడుతూ, రోజువారీ ప్రయాణానికి నిలకడ, విశ్వసనీయత, యాజమాన్య విశ్వాసం అవసరం. వివిధ నగరాలు, ప్రయాణ పరిస్థితులలో రైడర్లు ఒబెన్ మోటార్‌సైకిళ్లపై 3.2 కోట్ల కిలోమీటర్లకు పైగా ప్రయాణించడం, వినియోగదారులు ఈ మోటార్‌సైకిళ్లను తమ రోజువారీ ప్రయాణంలో ఎలా భాగం చేసుకుంటున్నారో స్పష్టంగా తెలియజేస్తోంది. ఇది వాస్తవ భారతీయ ప్రయాణ అవసరాలకు అనుగుణమైన ఉత్పత్తులు రూపొందించడంపై మాకున్న దృష్టిని మరింత బలపరుస్తుంది" అన్నారు. ఒబెన్ ఎలక్ట్రిక్ బలమైన వృద్ధిపథంలో పయనిస్తున్న తరుణంలో ఈ మైలురాయిని చేరుకుంది. విస్తరిస్తున్న మార్కెట్ ఉనికి, పెరుగుతున్న వినియోగదారుల ఆదరణ కారణంగా కంపెనీ ప్రస్తుత 2025 వార్షికంగా 376% వృద్ధి నమోదు చేసింది. రాబోయే రెండేళ్లలో 500 షోరూమ్‌లకు విస్తరించే ప్రణాళికలతో, కంపెనీ భారతదేశం అంతటా తన రిటైల్ ఉనికిని బలోపేతం చేస్తూనే ఉంది. ఇది తన మోటార్‌సైకిళ్లు, సేవా వ్యవస్థను అందుబాటులో ఉంచుతోంది. ఒబెన్ ఎలక్ట్రిక్ ఎదుగుదలకు ప్రధానమైన విషయం దాని సమగ్ర తయారీ విధానం. కంపెనీ బెంగళూరులోని తన 3.5 ఎకరాల తయారీ కేంద్రంలో సొంత ఎల్ఇపి బ్యాటరీ సిస్టమ్స్, మోటార్లు, వాహన నియంత్రణ యూనిట్లు, ఫాస్ట్ ఛార్జర్లు సహా కీలకమైన ఈవి భాగాలు అంతర్గతంగానే డిజైన్ చేసి, అభివృద్ధి చేస్తుంది. 50కి పైగా నాణ్యతా తనిఖీలు, 95 శాతం స్ట్రెయిట్ పాస్ నిష్పత్తితో కూడిన లోపరహిత ఉత్పత్తి విధానం కింద పనిచేస్తూ, ఈ కేంద్రం అన్ని మార్కెట్లలో స్థిరమైన ఉత్పత్తి విశ్వసనీయతను నిర్ధారిస్తుంది.

## మండలఎం.ఇ.ఎఫ్ అధ్యక్షుడిగా ఆనంద్



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల ఎం.ఇ.ఎఫ్ అధ్యక్షుడిగా పెదపూడి ఆనంద్‌ను నియమిస్తూ రాష్ట్ర ఎం.ఇ.ఎఫ్ అధ్యక్షులు దేవరపల్లిబిక్షాలు నియామకపు పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి భిక్షాలునాయకత్వంలో మండల శాఖ అధ్య క్షుడిగా నియమించినందుకు మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. కృష్ణాజి ల్లా ఎం.జి. ఎఫ్ అధ్యక్షులు దేవరపల్లి విక్టర్ బాబు అధ్యక్షతన మండల అధ్యక్షునిగా నియమించిన ఆనంద్.కు ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి, ఎం.ఇ. ఎఫ్, ఎంఎంఎస్ నాయకులు అభినందనలు తెలిపారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పరిశీలించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధం చేసిన పులిహోర, చెట్నీ, ఉడికించిన కోడిగుడ్డు పరిశీలించారు. మెనూ అమలు, నాణ్యత పరిశీలించారు. ఆహారం నాణ్యత ఎలా ఉంటోంది? అని ఎమ్మెల్యే విద్యార్థులను ప్రశ్నించగా వారు బాగుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు సన్న బియ్యంతో నాణ్యమైన ఆహారం, రుచికరమైన పదార్థాలతో వడ్డిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, ఎంఈఓ అన్నపరెడ్డి పిచ్చియ్య, హెచ్ఎం మత్తి నాగమల్లేశ్వర రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రణయ్ కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలి

### జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి





**గన్నవరం, మార్చి 17, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం కేసరపల్లి గ్రామానికి చెందిన పలగాని శివాజీ పెద్ద కుమారుడు, కె ఎల్ యూనివర్సిటీలో బిటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న పలగాని ప్రణయ్ దుర్ఘటనలో మరణించిన విషయం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. తన తమ్ముడిని ఇంటర్ ట్యూషన్‌కు బైక్‌పై తీసుకెళ్తుండగా చినవుటపల్లి గ్రామ సమీపంలోని శ్రీనివాస హ్యాచరీ వద్ద ట్రాఫిక్ పోలీసులు హ్యాండిల్ పట్టుకోవడంతో ప్రమాదం చోటుచేసుకుని ప్రణయ్ ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఈ ఘటనపై స్పందించిన గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రణయ్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, అతని తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. ప్రమాదంలో గాయపడిన తమ్ముడు ప్రస్తుతం విజయవాడలో చికిత్స పొందుతున్నాడని, అతనికి ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపించి, తప్పిదం నిర్ధారణ అయితే బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రత్యక్ష సాక్షులు పోలీసుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అవుతున్నాయని తెలిపారు. మరోవైపు పోలీసులు ఈ ఆరోపణలను ఖండిస్తూ, లైసెన్స్ లేకుండా వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగిందని పేర్కొన్నట్లు సమాచారం. అయితే బాధలో ఉన్న కుటుంబాన్ని మరింత బాధపెట్టేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని ఎలిజబెత్ రాణి అభిప్రాయపడ్డారు. ప్రణయ్ బ్రతికి ఉంటే కుటుంబానికి, సమాజానికి ఎంతో ఉపయోగపడేవాడని, అందువల్ల ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆమె కోరారు. ఇలాంటి ఘటనలు జిల్లాలో పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎలిజబెత్ రాణి విజ్ఞప్తి చేశారు.



## హాస్టల్ విద్యార్థినీ, విద్యార్థులకు వైద్య పరీక్షలు

**మొవ్వ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.సిహెచ్. రాజేశ్వరి మొవ్వ, కూచిపూడి గ్రామాల్లో గల సాంఘిక సంక్షేమ శాఖ, వెనకబడిన శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బాల,బాలికల హాస్టల్ లోని 161 మంది విద్యార్థినులకు 96 మంది విద్యార్థులకు మంగళవారం వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేశ్వరి పరిశుభ్రతను పాటించాలని, భోజనానికి ముందు చేతులు పరిశుభ్రంగా కడుగుకోవాలని సూచించారు. అలాగే బాలికలు మరింత ఆరోగ్య సూత్రాలను పాటించాలని వివరించారు. ఈ వైద్య పరీక్షల్లో పి.హెచ్.ఎన్. డి. శ్రీలక్ష్మి, సూపర్వైజర్ బి. విజయ్ కుమార్, ఎంఎల్ హెచ్.పి.సిహెచ్. నీలిమ,ఏఎన్ఎం శైలజ, జి.సమిత, ఆరోగ్య కార్యకర్త కె.రామాంజనేయులు, వసతిగృహం అధికారులు ఆర్.ప్రసాద్, పి జ్ఞాన సుందరి, యు. శైలజ, శివలీలతోపాటు ఆశా వర్కర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# హౌసింగ్ ఫైనాన్స్‌లో డిజిటల్ విప్లవం

### 'ఈజీ హోమ్ ఫైనాన్స్' పేపర్‌లెస్ రుణాలు





**విజయవాడ, మార్చి 17, మేజర్ న్యూస్ :** సాంకేతికతను పునాదిగా చేసుకొని 'ఈజీ హోమ్ ఫైనాన్స్' హౌసింగ్ ఫైనాన్స్ రంగంలో సరికొత్త విప్లవం సృష్టించింది. పేపర్‌లెస్ రుణాల ద్వారా దూసుకుపోతుంది. దేశంలోనే మొదటిసారి 'జీరో పేపర్ డిస్‌బర్స్ మెంట్' విధానంతో ఎటువంటి కాగిత పత్రాలు లేకుండా (కేవలం ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేల్ డీడ్ తప్ప) సంపూర్ణ డిజిటల్ పద్ధతిలో గృహ రుణాలను అందిస్తుంది. ఈ సందర్భంగా ఈజీ హోమ్ ఫైనాన్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ విశాల్ బలీచా మాట్లాడుతూ ఫిబ్రవరి 2026 నాటికి కేవలం 0.3 శాతం కంటే తక్కువ జీఎన్పీఏ నమోదు చేస్తూ అఫోర్డబుల్ హౌసింగ్ విభాగంలో అత్యంత నాణ్యమైన పోర్ట్‌ఫోలియో కలిగిన సంస్థగా ఇది నిలిచిందన్నారు. 12 రాష్ట్రాల్లోని 100 కేంద్రాల్లో విస్తరించి ఉందన్నారు. నెలకు సగటున రూ. 100 కోట్లకు పైగా వ్యాపార వృద్ధిని సాధిస్తూ గృహ రుణాల విభాగంలో అగ్రగామిగా ఉందని తెలిపారు. హౌసింగ్ ఫైనాన్స్ రంగంలో మా సంస్థ ఒక విలక్షణమైన స్థానాన్ని కలిగి ఉందన్నారు. సాధారణంగా ఫిన్‌టెక్ కంపెనీలు పెట్టుబడులు లేదా పర్సనల్ లోన్ల విభాగంలో ఎక్కువగా కనిపిస్తాయని తెలిపారు. కానీ హౌసింగ్ ఫైనాన్స్‌లో ఒక ప్రత్యేకమైన గుర్తింపు పొందామన్నారు. దీనికి ప్రధాన కారణాలు.. సాంకేతికతను అలవాటు చేసుకున్న సంస్థ కాదని, సాంకేతికతతోనే పుట్టిన సంస్థ అని పేర్కొన్నారు. మా పునాది, పని తీరు పూర్తిగా సాంకేతికతపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ముందుగా ఒక సాంకేతిక సంస్థగా ఆవిర్భవించి, ఆ తర్వాతే హౌసింగ్ లోన్ల రంగంలోకి అడుగు పెట్టామన్నారు. 100 శాతం డిజిటల్, పేపర్‌లెస్ ప్రక్రియ కలదన్నారు. భారతదేశంలోనే 'జీరో పేపర్ డిస్‌బర్స్ మెంట్' (కాగిత రహిత రుణం) అందించే ఏకైక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీగా ఉన్నామన్నారు. రుణం పొందే ప్రక్రియలో ఎటువంటి భౌతిక పత్రాలను సమర్పించాల్సిన అవసరం లేదన్నారు. భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేవలం ఒరిజినల్ సేల్ డీడ్ మాత్రమే భౌతికంగా తీసుకుంటామన్నారు. అది కూడా లోన్ ప్రక్రియ చివరి దశలో మాత్రమే అవసరమవుతుందని తెలిపారు. మిగిలిన ప్రక్రియ అంతా ఎండ్-టు-ఎండ్ డిజిటల్‌గా జరుగుతుందన్నారు. 2017లో లైసెన్స్ లభించిందన్నారు. 2018 మధ్య నుంచి కార్యకలాపాలు ప్రారంభించామని తెలిపారు. ప్రారంభించిన కొత్తలోనే కోవిడ్ వల్ల కార్యకలాపాలు కొంత నెమ్మదించినా, ఆ తర్వాత అత్యంత వేగంగా పుంజుకున్నామన్నారు. ప్రస్తుతం రూ.1,600 కోట్ల అస్సెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ కలిగి ఉందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా లాభదాయకమైన సంస్థగా ఎదుగుతున్నామని పేర్కొన్నారు. హౌసింగ్ ఫైనాన్స్ లేదా ఎన్బీఎఫ్సీ రంగంలో పోర్ట్‌ఫోలియో నాణ్యత అనేది అత్యంత కీలకమైన అంశమన్నారు. అఫోర్డబుల్ హౌసింగ్ ఫైనాన్స్ విభాగంలో అత్యంత తక్కువ జీఎన్పీఏ, రేట్లను కలిగి ఉన్నందుకు గర్వపడుతున్నామన్నారు. అత్యల్ప ఎన్.పీ.ఏ ఫిబ్రవరి 2026 నాటికి మా జీఎన్పీఏ 0.3 శాతం కంటే తక్కువగా ఉందన్నారు. దేశంలోని హౌసింగ్ ఫైనాన్స్ రంగంలోనే ఇది అత్యంత కచ్చితమైన, నాణ్యమైన పోర్ట్‌ఫోలియోలలో ఒకటిగా కలదన్నారు. ప్రస్తుతం నెలకు సగటున రూ.100కోట్లకు పైగా కొత్తవ్యాపారాన్ని సాధిస్తున్నామన్నారు.

# స్వామి వివేకానందుని జీవితాన్ని అధ్యయనం చేయాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** ప్రతి విద్యార్థి స్వామి వివేకానందుని జీవితాన్ని అధ్యయనం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక గాంధీ క్షేత్రంలో నిర్వహించిన స్వామి వివేకానంద జీవితం –సందేశం వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ వివేకానందుని బోధనలు చదివితే వ్యక్తిత్వం వికసిస్తోందన్నారు. పరులకు సేవ చేసే ఆలోచనా శక్తి లభిస్తుందన్నారు. భారతదేశ ప్రజలను చైతన్య పరిచిన మొట్టమొదటి వ్యక్తి వివేకానంద అని తెలిపారు. మహోన్నత సాంస్కృతిక వారసత్వానికి నిలయమైన భారతదేశం పరతంత్ర పాలనలో విజ్ఞానం, సంస్కృతి ధ్వంసమై అజ్ఞానం, అవిద్య తాండవిస్తున్న సమయంలో స్వామి వివేకానంద దేశ ప్రజలను జాగరూకులను చేశారన్నారు. కుల, మతాలకు అతీతంగా సర్వ మానవాళి సమానం అనే భావనను వివేకానంద వ్యాప్తి చేశారన్నారు. వివేకానందుని బోధనలతో స్ఫూర్తి పొందిన భారతీయులను ఏకం చేసి మహాత్మాగాంధీ దేశానికి స్వతంత్రం సాధించారని తెలిపారు. నరేంద్రుడు వివేకానందునిగా మారిన క్రమాన్ని నేటితరం తెలుసుకోవాలన్నారు. రామకృష్ణ మఠం ద్వారా 1977 దివిసీమ ఉప్పెన ప్రభావిత గ్రామాల్లో వెయ్యి పక్కా గృహాలు నిర్మించారని తెలిపారు. విజయవాడ రామకృష్ణ మఠం కార్యదర్శి స్వామి శితి కంఠానంద మహారాజ్ సందేశం ఇస్తూ గొప్ప విజయాలు సాధించేందుకే జన్మించామనే ఆత్మ విశ్వాసమే విజయానికి మార్గం అన్నారు. కష్టాన్ని ఎదుర్కోవాలని సంకల్పిస్తేనే కష్టాన్ని ఎదుర్కోగల మన్నారు. ఆత్మవిశ్వాసం కోల్పోయిన వాళ్ళు మాత్రమే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. దేశంలో అపార మేధస్సు ఉన్నప్పటికీ సమిష్టితత్వం లోపించిందన్నారు. విదేశీయులు సమిష్టిగా పురోగతి సాధిస్తున్నారని తెలిపారు. వివేకానంద బోధనలు చదివితే మహనీయ వ్యక్తిత్వం బయటకు వస్తుందన్నారు. ఇతరుల కోసం జీవించని వారు జీవన్మృతులతో సమానం అన్నారు. వివేకానంద బోధనలు వివరించారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, కార్యదర్శి యలవర్తి సతీష్ ఘనంగా సత్కరించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొప్పన భాను, గ్రామీణ యువజన వికాస సమితి సభ్యులు పాల్గొన్నారు.

## క్షుణ్ణంగా విద్యార్థులకు క్షేత్ర స్థాయి పరిశోధనలు




**ఘంటసాల, మేజర్ న్యూస్ :** కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల కోనేరు లక్ష్మణరావు విశ్వ విద్యాలయంలో బిఎస్సి వ్యవసాయ విద్య నభ్యసిస్తున్న 4 న సం" విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క విద్యా ప్రణాళికలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రంను సందర్శించారు. కె.వి.కె సమన్వయకర్త డా. డి. సుధారాణి కృషి విజ్ఞాన కేంద్రం యొక్క విధుల వివరాలు, పనితీరు కేంద్రంలో జరుగుతున్న వరి, మినుము విత్తన ఉత్పత్తి గురించి, కృషి విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న శిక్షణ, క్షేత్ర స్థాయి పరిశోధనలు, ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాల వివరాలు తెలియచేశారు. కె వి కే లో ఏర్పాటు చేసిన డెమో యూనిట్స్ షేడ్ నెట్ లో మొక్కల పెంపకం, న్యూట్రి గార్డెన్, కోళ్ల పెంపకం, మేకల పెంపకం, పాడి పెంపకం, భూసార పరీక్ష కేంద్రం, జీవ నియంత్రణ ప్రయోగశాల సందర్శించారు. కేవికే శాస్త్రవేత్తలు డా. నవీన్, డా. మంజువాణి, డా.రేవతి, యశ్వంత్ కుమార్, కృష్ణవేణి, విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు..

## ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన అధికారుల బృందం



**చల్లపల్లి, మేజర్ న్యూస్:** చల్లపల్లి ప్రభుత్వాసుపత్రిని ప్రభుత్వ కాయకల్ప అధికారుల బృందం మంగళవారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. ప్రజారోగ్య కేంద్రాలలో పరిశుభ్రత, పారిశుధ్యం, అం టువ్యాధుల నియంత్రణ చర్యలు, వ్యర్థాల నిర్వహణ చేపడుతూ ఉన్నత ప్రమాణాలతో కూడిన సం రక్షణను అందించే లక్ష్యంతో భారత ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కాయకల్ప కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ ఆసుపత్రులను పరిశీలించే క్రమంలో స్టేట్ ప్రాజెక్టు ఆఫీసర్ దయాలసిస్ డాక్టర్ గీతా పద్మజ, నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ స్టేట్ కన్సల్టెంట్ డాక్టర్ పి.స్టేఫీ గ్రేస్, కృష్ణాజిల్లా క్వాలిటీ కన్సల్టెంట్ బి.క్రాంతి సంధ్యలు చల్లపల్లి ఆసుపత్రిని తనిఖీ చేసి ఆసుపత్రిలోని ప్రతి గదినీ పరిశీలించారు. వార్డులు, వైద్యుల గదులు, మందులు ఇచ్చే గది, ల్యాబ్, ఎక్సరే రూమ్లతోపాటు ఆసుపత్రి అంతా కలియతిరిగారు. బయోమెడికల్ వేస్ట్ను ఉంచే గదులను, ఆసుపత్రి పరిసరాల్లో మెక్కల పెంపకం, గ్రీనరీలను చూశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు కాయకల్ప బృందానికి ఆసుపత్రికి సంబంధించి వివరాలు తెలియచేశారు.

## ప్రమాదవశాత్తో గుండేరు డ్రెయిన్లో పడి

# యువకుడు మృతి

### పుచ్చగడ్డలో విషాదఛాయలు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తో గుండేరు డ్రెయిన్లో పడి పుచ్చగడ్డ గ్రామానికి చెందిన యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల నుంచి సేకరించిన వివరాలు మేరకు చల్లపల్లి మండలం పుచ్చగడ్డ గ్రామానికి చెందిన గొరిపర్తి రాము (28) అలియాస్ రంగమ్మ మనువడు ఘంటసాల మండలం దేవరకోట గ్రామం వద్ద ఉన్న గుండేరు డ్రెయిన్లో సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు తెలిపారు. మంగళవారం ఉదయం గుండేరు వంతెన వద్ద బైక్ ఉండటంతో గుర్తించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఘంటసాల ఎస్ఐ వేమన చందన స్థానికుల సాయంతో మృతదేహాన్ని వంతెన పైకి తీసుకువచ్చి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు సేకరించారు. రాము మృతదేహం వద్ద అతని నానమ్మ రంగమ్మ, కుటుంబ సభ్యులు ఏడుస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. మృతి చెందిన రాము టీవీ మెకానిక్ పని చేస్తూ అందరితో స్నేహపూర్వకంగా ఉండేవాడని స్థానికులు తెలిపారు. మృతుడు రాము తండ్రి పదేళ్లక్రితం గుండెపోటుతో మరణించగా, కుమారుడు కూడా మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులతో పాటు గ్రామంలో విషాదచాయాలు అలుముకున్నాయి. మృతుడు రాము కు తల్లి, సోదరుడు ఉన్నారు.



## షటిల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు పంపిణీ

**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకల సందర్భంగా చల్లపల్లి మండలం రామానగరంలో ఆఫీసర్స్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ముగిశాయి. విజేతలకు నిర్వాహకులు నగదు బహుమతులను, ప్రోత్సాహక బహుమతులను, జ్ఞాపికలను అందించి అభినందించారు. అవనిగడ్డ టీమ్ (పోతురాజు - కళ్యాణ్) ఫస్ట్ ప్రైజ్ రూ.10వేలు, అవనిగడ్డ టీమ్ (సుధీర్ హేమంత్) సెకండ్ ప్రైజ్ రూ.7500, చల్లపల్లి టీమ్ (రవీంద్రరావు– బాలసాయి) థర్డ్ ప్రైజ్ రూ.5000లను అందుకున్నారు. మాలెంపాటి కమలాకరరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మొదటి బహుమతిని, జనసేన నేత అడపా రాంబాబు ద్వితీయ బహుమతిని, ఓఆర్సీ క్లబ్ తృతీయ బహుమతిని స్పాన్సర్ చేశారు. ముగింపు కార్యక్రమంలో ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, టోర్నమెంట్ నిర్వాహకులు మిక్కిలినేని మధు, తుమ్మల శ్రీను, వాసిరెడ్డి ఫణి, కొడాలి మురళి, ప్రముకులు తుమ్మల సురేష్, బెల్లంకొండ అర్జునరావు, మిరియాల జితేంద్ర, వరుణ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే దంపతుల పెళ్లి రోజు వేడుకలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ – విజయలక్ష్మి దంపతుల పెళ్లి రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం శ్రీ రాజరాజేశ్వరి సమేత రాజశేఖర స్వామి దేవస్థానం చైర్మన్ ఘంటసాల రాజామోహనరావు, ఆర్యవైశ్య మహిళా సంఘాలు ఏర్పాటుచేసిన కేకును ఎమ్మెల్యే దంపతులు. కట్ చేయగా, ఆర్యవైశ్య మహిళలు. హేమలత, వి.నాగ వెంకటజ్యోతి, జి.గాయత్రి, వేముల కుమారి, శ్రీలక్ష్మి, తనుశ్రీ, జయ రత్నకుమారి, సువర్ణలక్ష్మి, పద్మజ, పెదమల్లు లక్ష్మీకుమారి, మానేపల్లి లలిత కుమారి, గజ్జల ప్రసన్న, మానేపల్లి శ్రీలక్ష్మి, లక్ష్మి, సీహెచ్ జ్యోతి, ఎం.దుర్గ, డి.వీణ, విస్సంశెట్టి శర్వాణి, కే.ఉషారాణి, వేముల విజయలక్ష్మి, శశికళ తదితరులు వారిని ఆత్మీయంగా కలిసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్న, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, అన్నపరెడ్డి రామదాసు, బడే సుబ్బారావు, భోగిరెడ్డి బుజ్జి, మెగావత్ గోపీ, గరికపాటి శ్రీను తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు సూర్య దేవాలయంలో ఆదిత్య హోమం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాకనూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉషాపద్మిని సమేత సూర్యనారాయణ స్వామి ఆలయంలో బుధవారం ఆదిత్య హోమం నిర్వహించనున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 8 గంటలకు స్వామివారికి మొదటి అభిషేకం జరుగుతుందని, అనంతరం 9 గంటలకు ఆదిత్య హోమం నవగ్రహ హోమం మృత్యుంజయ హోమం మొదలవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా సూర్యదేవునికి విశేష పంచామృత అభిషేకాలు చేసి మంచి గంధంతో అలంకరిస్తారని తెలిపారు. మహా శివునికి విశేషాలు చేసి అభిషేకాలు జరిపిన అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరుగుతుందని వివరించారు.

## నందిగామ ఆర్డీవో ఎన్. బాలకృష్ణ బదిలీ

### నరసరావుపేట ఆర్డీవో గా వెళ్లనున్న ఎన్ బాలకృష్ణ



**నందిగామ, మేజర్ న్యూస్:** నందిగామ ఆర్డిఓ ఎన్ బాలకృష్ణ బదిలీ అయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఈ బదిలీ తక్షణమే అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఆయన నరసరావుపేట ఆర్డిఓగా చేరనున్నారని సమాచారం. అయితే మంగళవారంతో నందిగామ మున్సిపల్ పాలకవర్గ కాలపరిమితి ముగియడంతో బుధవారం నుండి నందిగామ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారుల పాలనలోకి వచ్చింది. నందిగామ మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా ప్రభుత్వం ఆర్డిఓ ఎన్ బాలకృష్ణను నియమించింది అయితే మంగళవారం సాయంత్రమే ఆయన ను ప్రభుత్వం బదిలీ చేసింది. బుధవారం నుండి నందిగామ ఆర్డీవో ఎవరు వస్తారు అనేది ఇంకా ప్రభుత్వం వెల్లడించలేదు.

## బాధ్యత ఉండండి బరువు కావద్దు..

**నందిగామ,మేజర్ న్యూస్:** నందిగామలో సీఎం రోడ్డు,మెయిన్ రోడ్డు నేషనల్ హైవేపై హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా త్రిబుల్ రైడింగ్ చేస్తూ అత్యధిక వేగంతో ప్రయాణిస్తూ రోడ్లపై ఇతర వాహన దారులకు భయం గొలుపుతూ అధిక స్పీడ్ తో వెళుతున్న వాహనాలు కలిగిన విద్యార్థులను రైతు పేటలో తమ సిబ్బందితో ఆపి విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించారు ట్రాఫిక్ ఎస్.ఐ నరేష్.ప్రస్తుతం ఇంటర్, పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్ష అయిన అనతీతరం విద్యార్థులు తమ స్నేహితులతో కలిసి అధిక వేగంతో ప్రయాణిస్తున్నారు. అది చాలా ప్రమాదకరమని మీ తల్లిదండ్రులు ఎంతో బరువు బాధ్యతలు మోస్తూ కుటుంబానికి ఆసరాగా ఉంటారని మిమ్మల్ని చదివిస్తుంటే ఇలా వాహనాలపై అత్యధిక స్పీడ్ తో హెల్మెట్ లేకుండా వెళితే మీ కుటుంబమే నష్టపోతుందని లైసెన్సు హెల్మెట్ లేకుండా అత్యధిక వేగంతో ప్రయాణించవద్దని విద్యార్థులను వారించారు. 15 మంది వాహనాలు సీజ్ చేసి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. మరోసారి ఇలా డ్రైవింగ్ చేస్తూ వాహనాలు కనపడినా,లైసెన్స్ లేకుండా బండి నడిపినా శిక్షలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో ఎస్సై నరేష్ తో పాటు ట్రాఫిక్ కానిస్టేబుల్స్ రవితేజ,భద్రయ్య ఉన్నారు.

# జీజీహెచ్‌లో యూత్ టైం బ్యాంక్

## సేవలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ, మేజర్ న్యూస్ :** జిల్లా యువజన సర్వీసులు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూత్ టైం బ్యాంకు సేవలను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం న్యూ జీజీహెచ్‌లో యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, వైద్యాధికారులతో కలిసి ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వాసవ్య మహిళా మండలి చేయూతతో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని ఓపీడీ బ్లాక్, డా. ఎన్టీఆర్ వైద్య సేవ, స్కానింగ్ బ్లాక్ తదితర ప్రాంతాల్లో యూత్ టైం బ్యాంక్ విధానం కింద యువత అవసరమైన వారికి సేవలు అందించనుంది. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, నిరక్షరాస్యులు తదితరులు అవసరమైన వైద్య సేవలు పొందడంలో జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన 20 నుంచి 30 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛందంగా రోజూ సేవలు అందిస్తారు. టైం బ్యాంకు విధానంలో సేవలు అందించే వారికి ఇంటర్న్‌షిప్‌లో ప్రత్యేక మార్కులు కూడా ఇచ్చేందుకు మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యువత అవసరమైన వారికి సేవలు అందించేందుకు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. యూత్ టైం బ్యాంక్ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా సేవాభావం పెంపొందడమే కాకుండా, సమాజంలో పరస్పర సహకారం బలపడుతుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం వచ్చే వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, నిరక్షరాస్యులకు ఈ సేవలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని చెప్పారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు చూపుతున్న సేవాస్ఫూర్తి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డా. ఏడుకొండలు, ఆర్ఎంఓ డా. పద్మావతి, ఆంధ్ర లయోలా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విజయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వాసవ్య మహిళా మండలి సభ్యులు, యువజన సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్.జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం

## మహిళలకు ప్రాధాన్యత పదవులు కల్పించిన వైసీపీ అధినేత జగన్‌కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు

## డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** తనకు ఐదు సంవత్సరాలు డిప్యూటీ మేయర్ పదవి కల్పించిన వైసీపీ అధినేత వైయస్ జగన్ కు డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ ధన్యవాదాలు తెలిపారు.. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను ఇవ్వడం సంతోషకరమని చెప్పారు.. కార్పొరేషన్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ పదవులు ఇచ్చిన జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని తన చాంబర్లో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేటర్‌గా సీటు ఇచ్చి గెలిపించి డిప్యూటీ మేయర్ పదవిలో ఉండేందుకు పూర్తి సహాయ సహకారాలు అందించిన వైసీపీ అధినేత జగన్, ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు.. తన తండ్రి ఆళ్ల చల్లారావుకి దేవినేని నెహ్రూ రాజకీయ ఎదుగుదలను ఇస్తే తనకు అవినాష్ అండగా ఉన్నారని గుర్తు చేసుకున్నారు.. కార్పొరేటర్‌గా 15వ డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు చేయడంతో పాటు డిప్యూటీ మేయర్‌గా నగరాభివృద్ధి, కృష్ణలంక ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని వైసీపీ హయాంలో పూర్తి చేశామని చెప్పారు.. తూర్పు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేసిన ఘనత అవినాష్ ది అని నేడు కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్ల పాలనలో చేసిందేమీ లేదన్నారు.. తమ సొంత డివిజన్ అయిన 15వ డివిజన్లో 32 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని చెప్పారు..

పనులు చేసేందుకు సహకరించిన మున్సిపల్ కమిషనర్లు, ఉన్నతాధికారులు సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలిపారు.. డివిజన్ ప్రజలకు ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం అన్ని పనులు పూర్తి చేశామన్నారు.. సిసి రోడ్లు, డ్రైనేజ్ పనులు, విద్యుత్ లైట్లు, మరెన్నో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించామన్నారు.. మేము చేసిన పనులకు కూటమి నేతలు కొబ్బరికాయలు కొట్టుకోవడం తప్ప వారు చేసిన నిజమైన అభివృద్ధి ఏమీ లేదన్నారు.. మేము చేసిన అభివృద్ధి చర్చించేందుకు సిద్ధమని సవాల్ చేసిన కూటమి నేతలు ముందుకు రావడం లేదన్నారు.. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన దగ్గరకు రావచ్చని నాకు అన్ని విధాల తోడుగా ఉన్న డివిజన్ ప్రజలందరికీ మరొక్కసారి ధన్యవాదాలు చెప్పారు.

# వత్సవాయి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బుర్రి వెంకట్ ఏకగ్రీవ ఎన్నిక







**వత్సవాయి, మార్చి 17 మేజర్ న్యూస్ :** వత్సవాయి మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయులు, 'సూర్య' దినపత్రిక ప్రతినిధి బుర్రి వెంకట్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సర్వసభ్య సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మండలంలోని వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులందరూ ఏకగ్రీవంగా వెంకట్ అభ్యర్థిత్వానికి మద్దతు తెలపడం విశేషం. నిబద్ధతకు దక్కిన గుర్తింపు గత కొన్నేళ్లుగా జర్నలిజం రంగంలో కొనసాగుతున్న బుర్రి వెంకట్, నిబద్ధత గల జర్నలిస్టుగా పేరు తెచ్చుకున్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలోనూ, నిరంతరం వార్తా సేకరణలో చురుగ్గా ఉంటూ క్షేత్రస్థాయి సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆయన సుదీర్ఘ అనుభవం, తోటి పాత్రికేయులతో ఆయనకు ఉన్న సత్సంబంధాల దృష్ట్యా ఈ గౌరవం దక్కిందని సహచర జర్నలిస్టులు కొనియాడారు. హర్షం వ్యక్తం చేసిన పాత్రికేయ లోకం బుర్రి వెంకట్ ఎన్నిక పట్ల మండలంలోని పాత్రికేయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ.. "బుర్రి వెంకట్ ఎప్పుడూ నిజాయితీతో వార్తలను ప్రజలకు చేరవేస్తుంటారు. జర్నలిస్టుల సమస్యలపై కూడా ఆయన ఎప్పుడూ ముందుండి పోరాడుతారు. మండలంలోని మీడియా ప్రతినిధులందరినీ ఏకతాటిపైకి తెచ్చి, ప్రెస్ క్లబ్ అభివృద్ధికి ఆయన శక్తివంచన లేకుండా కృషి చేస్తారని నమ్ముతున్నాం." కృతజ్ఞతలు తెలిపిన నూతన అధ్యక్షుడు తన ఎన్నికపై బుర్రి వెంకట్ స్పందిస్తూ.. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. పాత్రికేయుల సంక్షేమానికి, ప్రెస్ క్లబ్ గౌరవాన్ని పెంచేలా తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. వెంకట్ నియామకం పట్ల మండలంలోని పలువురు రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, వివిధ సంఘాల నేతలు అభినందనలు తెలిపారు.



# కేఎల్ రావు పార్క్‌లో ఓపెన్ ఎయిర్ థియేటర్

## ప్రారంభించిన మేయర్ రాయన భాగ్యలక్ష్మి

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** 46వ డివిజన్, చిట్టినగర్‌లో ఉన్న కేఎల్‌రావు పార్క్‌లో ఓపెన్ ఎయిర్ థియేటర్‌ని ప్రారంభించారు విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ 17 లక్షల వ్యయంతో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ఓపెన్ థియేటర్ నిర్మించాలని అన్నారు. పునర్నిర్మాణంలో భాగంగా బుడమేరు వరదల వల్ల దెబ్బతిన్న ఈ ప్రాంతాన్ని, వాకింగ్ ట్రాక్‌తో కలిపి సుమారు రూ.35 లక్షల వ్యయంతో తిరిగి అభివృద్ధి చేశారన్నారు. ఆధునీకరణ పనులు ఈ అభివృద్ధి పను ల్లో భాగంగా రాంపులు వేయడం, లైనింగ్స్, మెట్ల నిర్మాణాన్ని పూర్తి స్థాయి లో ఆధునీకరించారన్నారు. 2021మార్చి 18న మేయర్‌గా బాధ్యతలు చేపట్టి, మార్చి 17, 2026 తన ఐదేళ్ల పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేశారని, అభివృద్ధిపై సంతృప్తి వ్యక్తపరుస్తూ, తన పదవీకాలం చివరి రోజున కూడా ఒక ప్రారంభోత్సవం నిర్వహించి, బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వహించినందుకు చాలా గర్వంగా, ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ప్రభాకర్, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం




**గన్నవరం, మార్చి 17, మేజర్ న్యూస్ :** దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్ఠాత్మక 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ముఖ్యమంత్రి బుధవారం ఉదయం 11:30 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనున్నారు. ఈ పథకం ద్వారా దివ్యాంగులకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడుతుంది. ఈ నేపథ్యంలో, గన్నవరం నియోజకవర్గంలో గౌరవ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హనుమాన్ జంక్షన్ ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉదయం 11:30 గంటలకు పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగ లబ్ధిదారులతో కలిసి బస్సులో ప్రయాణిస్తూ, ఒక లబ్ధిదారునికి తొలి ఉచిత టికెట్‌ను అందజేసి పథకాన్ని అధికారికంగా ప్రారంభిస్తారు. ఉదయం 11:30 గంటల నుండి 12:15 గంటల వరకు బస్సు ప్రయాణం నిర్వహించబడుతుంది. అనంతరం, బస్సులో ప్రయాణించిన లబ్ధిదారులకు నిర్దేశిత ప్రభుత్వ వసతి కేంద్రంలో భోజన ఏర్పాట్లు చేయబడినవి. అలాగే, గన్నవరం ఎంపీడీఓ కార్యాలయంలో మరో బృందం దివ్యాంగులతో ఎమ్మెల్యే కలిసి భోజన కార్యక్రమంలో పాల్గొననున్నారు. అదనంగా, ఈ పథకం విశేషాలపై ఎమ్మెల్యే మీడియా ప్రతినిధులతో సమావేశమై వివరాలు తెలియజేయనున్నారు.

# అవనిగడ్డలో 'దివ్యాంగ శక్తి' పథకం ఆవిష్కరణ

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "దివ్యాంగ శక్తి" పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ బుధవారం ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నారు. బుధవారం ఉదయం 11:30 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఈ పథకాన్ని ప్రారంభించి దివ్యాంగ లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే ఆర్టీసీ బస్సులో చల్లపల్లి వరకు ప్రయాణిస్తారు. అనంతరం బస్సులో ప్రయాణించిన లబ్ధిదారులకు చల్లపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో భోజన ఏర్పాట్లు చేశారు. మరో దివ్యాంగుల బృందంతో కలిసి ఎమ్మెల్యే అవనిగడ్డలోని వారి ఇంటిలో భోజన కార్యక్రమంలో పాల్గొననున్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎస్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999